వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 24 మే 2025

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న 19 యువకులు ఇద్దరు అరెస్ట్

మైదుకూరు, మే 23, ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరులో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న 19 ఏళ్ల ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పదిలక్షల విలువచేసే 8 మోటర్ సైకిలను స్వాధీనం చేసుకున్నామని అర్బన్ సి ఐ కె.రమణారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. దొంగతనాలు అరికట్టడానికి ప్రజలు కూడా సహకరించాలని ముఖ్యంగా మోటార్ సైకిళ్లు, జాగ్రత్తగా పార్కింగ్ చేసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారితోపాటు మరో ముగ్గురు మైనర్లు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. ఈ కేసులో ఎస్సై సుబ్బారావు మరియు సిబ్బంది ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ వెంకట కిరణ్, ప్రసాద్, రాజు, శివ, గణేష్, నవీన్, తిరుమలయ్య, ప్రసాద్ లను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, అభినందించారు.

నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం.. ఆపై హత్య

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

శుక్రవారం నాలుగేళ్ల చిన్నారిని అత్యాచారం చేసి ఆపై చంపి ముళ్లపొదల్లో వేసిన ధారుణ ఘటన మైలవరం మండలం ఎం.కంబాలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన ఓ జంట వివాహ కార్యక్రమానికి వచ్చిన ఓ యువకుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు స్థానికులు తెలిఎపారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు. నిందితున్ని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళన చేపట్టారు.

కడపలో అత్యంత ఘనంగా మహానాడు

అన్ని వసతులతో పకడ్బందీగా మహానాడు ఏర్పాట్లు : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప, మే 23: ప్రభాతవా ర్త

కడప పట్టణంలో మొట్టమొదటిసారిగా జరిగే 2025 మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప పట్టణం, చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో నిర్వహించే మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాటాడుతూ.... కడప పట్టణంలో మొట్టమొదటిసారిగా ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత ఘనంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు టిడిపి కుటుంబ సభ్యులు హాజరు కావడం జరుగుతుందని ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని భోజన వసతులు వాహన పార్కింగ్ తదితర వసతులన్నీ మరింత పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందన్నారు. కోటి పైచిలుకు సభ్యత్వాలు గల తెలుగుదేశం పార్టీ కేడర్ మరింత పెంచేందుకు తమ వంతు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా మునిసిపల్, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో ప్రత్యేక మంచినీటి వసతులు ఏర్పాటు చేయాలని వారికి సూచించడం జరిగిందన్నారు. రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు గువ్వల చెరువు సమీపంలో భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మహానాడులో ఏర్పాటు చేసే జర్మన్ హాంగర్స్ గ్యాలరీలు, విఐపి ల గ్యాలరీలను పర్యవేక్షించారు.

సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి

రాయచోటి, మే 23 ప్రభాతవార్త

జిల్లాలో గిరిజనులకు దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ 2025 పథకం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ 2025 పథకం అమలు పై మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశం మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అన్నమయ్య జిల్లా రాజపత్రము

అన్నమయ్య జిల్లా గెజిట్

అధికారం వలన ప్రచురించబడినది

భాగం I అసాధారణం

నెంబ్రు. 10/2025 రాయచోటి, గురువారం, మే 22, 2025.

అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారిచే ప్రకటన.

రెవిన్యూ శాఖ

ఆర్.ఓ.సి.నం. 24/997/2025 తేది: 22.05.2025

రెవిన్యూ శాఖ- జిల్లాల విభజన / పునర్నిర్మాణం – చిత్తూరు జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు ఆరు (6) మండలాల బదిలీ - ప్రాథమిక నోటిఫికేషన్ - జారీ

(1. జి.ఓ.ఆర్.టి. నం.196, రెవిన్యూ (భూములు – IV) విభాగం, తేది: 02.04.2022

2.జి.ఓ.ఆర్.టి. నం.463, రెవిన్యూ (భూములు – IV) విభాగం, తేది: 22.05.2025)

పాఠం I నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. ఆర్.టి. నం 463, రెవిన్యూ (భూములు-IV) శాఖ తేదీ: 22.05.2025న చిత్తూరు జిల్లా నుండి ఆరు మండలాలను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేయడమైన ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం, 1974 లో 5వ చట్టం లోని సెక్షన్ 3 ఎ విభాగపు ఉప విభాగం కింద, సంబంధిత ప్రాంతాల మెరుగైన పరిపాలన మరియు అభివృద్ధి దృష్ట్యా చిత్తూరు జిల్లాలోని పలమనేరు రెవిన్యూ డివిజన్ నుండి పుంగనూరు, చౌడేపల్లి, సోమల మరియు సదుం మండలాలను మరియు అదే జిల్లాలోని చిత్తూరు రెవిన్యూ డివిజన్ నుండి రొంపిచర్ల మరియు పులిచెర్ల మండలాలను అన్నమయ్య జిల్లా కింద ఉన్న మదనపల్లె రెవెన్యూ డివిజన్ కు బదిలీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు ఇందుమూలంగా ప్రకటించడమైనదన్నారు. పై ప్రతిపాదన వలన ప్రభావితమగు జిల్లాలో నివసించే వ్యక్తులు అభ్యంతరాలు/సూచనలను ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా మరియు జిల్లా కలెక్టర్ చిత్తూరు వారి కార్యాలయమునకు గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుంచి 30 రోజుల గడువు ముగిసే లోపు లేదా అంతకు ముందు చేరేలా పంపాల్సి ఉంటుందని సదరు గెజిట్లో కలెక్టర్ పేర్కొన్నారు.

వ. నం	మండలం పేరు	ప్రస్తుత రెవిన్యూ డివిజన్ / జిల్లా పేరు	రెవిన్యూ డివిజన్ / జిల్లాలో చేర్చవలెనని ప్రతిపాదించబడింది
1	పుంగనూరు	పలమనేరు / చిత్తూరు	మదనపల్లి / అన్నమయ్య
2	చౌడేపల్లి		
3	సోమల		
4	సదుం		
5	రొంపిచర్ల	చిత్తూరు / చిత్తూరు	
6	పులిచెర్ల		

శ్రీధర్ చామకూరి,
కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్,
అన్నమయ్య.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాల విభజన/పునర్నిర్మాణంలో భాగంగా చిత్తూరు జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు ఆరు మండలాల బదిలీపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారిచే జారీ చేయబడిన అధికారిక గెజిట్

కడప జిల్లా ప్రజల పండుగగా మహానాడు

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు

మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మే23 ప్రభాతవా ర్త

ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడు జిల్లా ప్రజలకు పండుగలా మారుతుందని తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం మహానాడు ఏర్పాట్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి చమర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు గుర్తుంచుకునేలా మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే టిడిపి శ్రేణులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మొట్టమొదటిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో జరుగుతున్న ఈ మహానాడు పండుగ తో రాయలసీమ మర్యాద తో పాటు రాయలసీమ రుచులను కూడా రాష్ట్రానికి పరిచయం చేయబోతున్నామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పబ్బాపురం మహానాడు సభాస్థలి వద్ద పార్టీ సీనియర్నాయకుడు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరి, జిల్లాలోని ఇతర నేతలతో జగన్ రాజు కలిసారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు. కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి. దొంతం శివకుమార్, టెక్సమో మల్లికార్జున నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, కళాధర్, వాణిజ్య విభాగం నాయకుడు సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర నిరుద్యోగ కన్వీనర్ సిద్ధిక్, ప్రతాప్ నాయుడు, శ్రీనివాసరాజు, పలువురు తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్ష ఫలితాలలో

మురళి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ఆలిండియా స్థాయిలో 20 వ ర్యాంకు,

తెలుగు రాష్ట్రాల్లో 2 వ ర్యాంకు సాధించిన మురళి స్కూల్ విద్యార్థి

270 పైన 8 మంది,250 పైన 25 మంది,200 పైన 62 మంది విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనల వెల్లువ

రాయచోటి, మే 23 ప్రభాతవార్త

రాయచోటి న్యూస్ఆల్ ఇండియా సైనిక్ స్కూల్, జవహర్ నవోదయ స్కూల్, రాష్ట్రీయ మిలటరీ స్కూల్ ఇలా పరీక్షలు ఏవైనా మురళి విద్యార్థులదే పై చేయి అనే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు గురువారం సాయంత్రం విడుదల చేసిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో గల మురళి స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.మురళి స్కూల్ నుంచి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో గగన్ తేజ్ రాయల్ 300 మార్కులకు గాను 294 మార్కులతో ఆల్ ఇండియా స్థాయిలో 20 వ ర్యాంకు తెలుగు రాష్ట్రాల్లో రెండవ ర్యాంకు సాధించి మురళి స్కూల్ ను రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో నిలిపారు.అలాగే లిఖి దేవాన్ష్ రెడ్డి(285) చర్విత రెడ్డి(277)తేజ్ నందన్(277)నితిన్ నాయక్(273)గౌతమి(272) వెంకట్ప్రమోద్(271)జోషిత 270 మార్కులతో 8 మంది విద్యార్థులు 270 పైబడి మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు.అలాగే 250 మార్కులకు పైబడి 25 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించగా 200 మార్కులు పైబడి 62 మంది విద్యార్థులతో మురళి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించి తెలుగు రాష్ట్రాల్లో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్ష ఫలితాలలో ఒక ప్రభంజనంలా దూసుకుపోయింది.విద్యార్థులకు రాష్ట్ర దేశ స్థాయిలో ఉత్తమ విద్యనందించే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం కేంద్ర విద్యా శాఖ,రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించే ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలలో మురళి స్కూల్ విద్యార్థులు అన్ని స్థాయిలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా రాష్ట్ర దేశ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మురళి స్కూల్ కరస్పాండెంట్ సరిత దేవి డైరెక్టర్ పివి నాగయ్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాస్తాయి రెండవ ర్యాంకుతో పాటు ఆల్ ఇండియా స్థాయి 20 వ ర్యాంకు సాధించిన మురళి స్కూల్ విద్యార్థులకు,ఉపాధ్యాయ బృందానికి తల్లి దండ్రుల నుండి రాయచోటి పట్టణ,నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

చిత్తూరు జిల్లా నుండి పుంగనూరు నియోజకవర్గ ఆరు మండలాలను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ చే జారీ చేయబడిన రాజ పత్రము (గెజిట్ నోటిఫికేషన్)

రాయచోటి, మే 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 463, తేదీ 22.5.25న చిత్తూరు జిల్లా నుండి ఆరు మండలాలను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడమైనది. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రాథమికంగా జిల్లా గెజిట్ రాజపత్రాన్ని జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఏర్పాటు చట్టం 1974 (7వ)చట్టం లోని సెక్షన్ 3 లోని ఆరవ ఉపవిభాగం కింద సంబంధిత ప్రాంతాల మెరుగైన పరిపాలన మరియు అభివృద్ధి దృష్ట్యా చిత్తూరు జిల్లాలోని పలమనేరు రెవిన్యూ డివిజన్ నుండి పుంగనూరు, చౌడేపల్లి, సోమల మరియు సదుం మండలాలను మరియు అదే జిల్లాలోని చిత్తూరు రెవిన్యూ డివిజన్ నుండి రొంపిచర్ల మరియు పులిచెర్ల మండలాలను అన్నమయ్య జిల్లా కింద ఉన్న మదనపల్లె రెవెన్యూ డివిజన్ కు బదిలీ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు ఇందుమూలంగా ప్రకటించడమైనదన్నారు. పై ప్రతిపాదన వలన ప్రభావితమగు జిల్లాలో నివసించే వ్యక్తులు అభ్యంతరాలు/సూచనలను ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా మరియు జిల్లా కలెక్టర్ చిత్తూరు వారి కార్యాలయమునకు గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుంచి 30 రోజుల గడువు ముగిసే లోపు లేదా అంతకు ముందు చేరేలా పంపాల్సి ఉంటుందని సదరు గెజిట్లో కలెక్టర్ పేర్కొన్నారు.

నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ కేసులో

వ్యక్తికి రిమాండ్ విధించిన కోర్టు..

సుండుపల్లి, మే 23: ప్రభాతవార్త:

మండల తహసిల్దార్ కార్యాలయంలో దొంగ పాసు పుస్తకాలు జారీ కేసులో గతంలో అటెండర్ గా పనిచేసిన పూజారి నాగన్నపై సుండుపల్లె పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టుకు హాజరు పరిచారు. ఈ కేసుకు సంబంధించి రాయచోటి కోర్టు వారు పూజారి నాగన్నకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.మండల వ్యాప్తంగా కొంత మంది రైతుల వద్ద నుంచి భూమికి పాసు పుస్తకాలు చేయిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసి దొంగ పాసు పుస్తకాలు జారీ చేయించిన కేసులో అరెస్ట్ చేసినట్టు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

ప్రమాధవశాత్తు గుండంలో పడి మహిళ మృతి.

చిట్వేలి, మే 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నగిరిపాడు పంచాయితీ పెద్దూరు అటవీప్రాంతం లోని గుండాలకోన గుండంలో పడి మహిళ మృతి చెందింది. ఆమె బ్రహ్మచర్యంలో ఉన్నట్లు, గత శివరాత్రి సందర్భంగా ఆమె గుండాలకోనను సందర్శించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మహిళ గురువారం గుండాలకోనకు వచ్చి నిర్మానుష్యమైన ప్రాంతానికి వెళ్లిందని, శుక్రవారం గుండంలో శవమై తెలింధని, ఈవిషయం స్థానిక పోలీసు స్టేషన్ కు చేరడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని బయటకు తీశారు.ఆమెకు సంబంధించి ఎలాంటిసమాచారం లేకపోవడంతో శవాన్ని రైల్వే కోడూరు మార్చురీ లో ఉంచినట్లు పోలీసులు తెలియజేశారు. ఆమెకు సంబంధిచిన వాళ్ళు ఎవరైనా ఉంటే చిట్వేలి పోలీసుస్టేషన్ కు తెలియజేయ లని పోలీసులు కోరుతున్నారు. దిగువ ఫోన్ నంబర్లకు ఎస్ ఐ 9121100579,సి ఐ 9121100576. సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ట్రాన్స్ కో ఏఈ నియామకం

దువ్వూరు, మే 23, ప్రభాతవార్త:

దువ్వూరు మండల సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌కో విద్యుత్ ఏఈగా రాజకుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వీరారెడ్డిని రైల్వే కోండాపురానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో తాత్కాలిక సబ్ ఇంజనీర్ నరేంద్రా రెడ్డిని నియమించారు. అనంతరం రెగ్యులర్ ఏఈగా రాజంపేట డివిజన్‌లోని పెనగలూరు మండలం నుండి దువ్వూరుకు రాజకుమార్‌ను నియమించారు. ఈ సంధబ్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరులో వినియోగదారులకు, రైతులకు విద్యుల్ సేవలు సక్రమంగా అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మోడల్ స్కూళ్లను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 4 మోడల్ స్కూళ్లను తనిఖీ చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల స్టోరేజీ పాయింట్‌ను తనిఖీ చేశారు. స్టూడెంట్ స్టాక్ పాయింట్ మరియు కిడ్స్ చెక్ చేసిన జిల్లా అధికారులను సీఎంఓ జిల్లా అధికారి విశ్వనాథరెడ్డి ఐఆర్‌టీ కోఆర్డినేటర్ రమణ మూర్తి విజిట్ చేసి స్టాక్‌పాయింట్‌ను చెక్ చేశారు. జిల్లా అధికారి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో 4 పాఠశాలను తనిఖీలు చేయడం జరిగిందని అన్ని రకాల వసతులు ఉన్నాయని తెలిపారు. వసతులు కల్పించడం జరిగిందని విద్యార్థినీ విద్యార్థులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఐఆర్‌టీ కోఆర్డినేటర్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 రమణారెడ్డి, ఎంఈవో చంద్రశేఖరరావు, ఎమ్మార్సీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానాడు విషయమై

పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రులతో ఎమ్మెల్యే వరద భేటీ

ప్రొద్దుటూరు, మే 23, ప్రభాతవార్త

జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం గురించి శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మహానాడు గురించి చర్చించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడుకు విచ్చిసే రాష్ట్ర వ్యాప్త అతిథులకు అన్ని సౌకర్యాలు కల్పి స్తున్నారని, సభా వేదిక ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. ప్రొద్దుటూరు నుండి కూడా అధిక సంఖ్యలో జన సందోహం తరలి వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, బోయ వాల్మీకి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ. వి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, టిడిపి నాయకులు నంద్యాల భార్గవ్ రెడ్డి, వంగల నారాయణ రెడ్డి, బేపారి గౌస్ బాషా, బచ్చల ప్రతాప్, ఘంటసాల వెంకటేశ్వర్లు, పగడాల దస్తగిరి, ధనిరెడ్డి సుధాకర్ రెడ్డి, వెలవలి ప్రతాపరెడ్డి, వద్ది ఓబులేసు, గోపవరం లక్ష్మణ్, బాబు, రసూల్ గౌస్, యనమల సుబ్బిరెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, చిట్టే వీర ప్రతాప్, మదూరు భాష, ఆరీఫ్, సమీర్, మున్నా, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ఒంటిమిట్ట మే 23(ప్రభాతవార్త)

ఒంటిమిట్ట మండలం కొండమాచ పల్లె పంచాయతీ సర్పంచ్ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినట్లుగా రాజంపేట పార్లమెంట్ పద్మశాలి సాధికారిక సంఘ అధ్యక్షుడు ఆలూరి. వెంకటసుబ్బయ్య శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. కొండ మాచుపల్లి సర్పంచ్ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసి సుమారు మూడు లక్షల రూపాయల పనులను చేయకుండా చేసినట్లుగా ఏం బుక్ చేసుకొని విత్ డ్రా చేసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగా ఆలూరు .వెంకటసుబ్బయ్య ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా ఇదే రకంగా మరికొన్ని బిల్లులను విత్డ్రా చేసినట్లుగా తన ఫిర్యాదు పత్రంలో ఆరోపించాడు. ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ప్రకారం పరిశీలన నిమిత్తం 24వ తేదీ అనగా నేటి దినము పూర్తి రికార్డులతో కొండ మాచపల్లె సచివాలయానికి కార్యాలయ కార్యదర్శి విచారణకు హాజరు కావాలని అధికారులు స్పష్టం చేశారు.

హత్యకేసు నిందితుడు అరెస్ట్

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం కొత్తరోడ్డు వద్ద ఉన్న పెట్రోలు బంకు దగ్గరలో చిన్నంశెట్టి మల్లికార్జునను చంపిన కేసులో తన బామ్మర్ది సంగా వినోద్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. తన అక్క అయిన సరోజను తన బావ చెన్నంశెట్టి మల్లికార్జున సంసార విషయంలో గొడవపడి వేధిస్తున్నాడని మరియు తన అక్క చేయి విరగ్గొట్టి ఇంటి నుంచి గెంటివేసినందుకు ఈ నెల 18వ తేదీ ఈ హత్య చేయడం జరిగిందన్నారు.

ఘర్షణ కేసులో నిందితులు అరెస్ట్

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం పి.బొమ్మేపల్లి గ్రామంలో గతంలో బొగ్గు గురు లక్ష్మీ, ఆమె భర్త మల్లికార్జున గూడెం చెరువు పెద్ద చౌడప్పలకు ఇంటి ముందు కల్లాపి చల్లుకునే విషయంలో గొడవ పడ్డారు. ఇదే విషయమై వారి మధ్య ఈనెల 10వ తేదీ మళ్లీ ఘర్షణ చోటు చేసుకుంది. బొగ్గు మల్లికార్జున, బొగ్గు శివకృష్ణ, మునేష్, నాగేంద్ర, నడిపి సుబ్బరాయుడు, నాగాంజి, నడిపి సుబ్బరాయుడులు, గురులక్ష్మీలు అందరూ కలిసి కట్టెలు, రాళ్లతో గూడెం చెరువు రాజ చౌడప్ప, చెరువు పెద్ద చౌడప్ప, గూడెం చెరువు సుహాసిని, రామ చౌడయ్య అనే వారికి గాయాలయ్యాయి. అందులో గూడెం చెరువు రాజ చౌడప్ప(30)కు బలమైన గాయాలు కావడంతో హైదరాబాదుకు తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయమై గూడెం చెరువు సోమశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంలో శుక్రవారం రాబడిన సమాచారం మేరకు మరో ముగ్గురు ముద్దాయిలు బొగ్గు నడిపి సుబ్బరాయుడు, అతని కొడుకు నడిపి సుబ్బరాయుడు, నాగాంజిలను అరెస్టు చేసి జమ్మలమడుగు అర్బన్ సీఐ తన సిబ్బందితో రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ సీఐ, సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో శాంతినికేతన్, సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల విజయభేరి

కలికిరి, మే 23, ప్రభాతవార్త:

ఆలిండియా స్థాయిలో సైనిక్ పాఠశాల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో కలికిరి మండల కేంద్రంలో ఉన్న శాంతినికేతన్, సైనిక్ కోచింగ్ సెంటర్ పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఆ విద్యార్థులను శుక్రవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. అదే విధంగా దేశభక్తి భావంతో మండల కకేంద్రంలో సైనిక, నవోదయ, పలు ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ వారిని ఎంపికయ్యేలా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఛైర్మన్ ఎం.ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, ప్రధానోపాధ్యాయుడు శివను మాజీ సీఎం అభినందించారు. సైనిక పాఠశాల ప్రవేశ పరీక్షలో అనురాగ్‌రెడ్డి, రిథాన్, పాంచజన్యరెడ్డి, భావన, పురుషోత్తం, గణేష్ యాదవ్, నేహా, నమోనంద, షాభాజ్, సుధాకర్ ధార్మిక్ హాజిత సాయిలను మాజీ సీఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యాయులు ప్రతాప్, రేవతి, షాహీనా, సుమతి, జయశ్రీ, హీన, ఆనందబాబు, అశ్విని, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం

కలికిరి, మే 23, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నివాసమున్న శంకర్ కుటుంబాన్ని ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. శంకర్ నల్లారి కుటుంబానికి వీరవిధేయుడు, ఇటీవల శంకర్ కుమారుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తూ తమ ద్విచక్ర వాహనంలో కలికిరికి వస్తుండగా ప్రమాదం జరిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సీఎం శుక్రవారం శంకర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తమ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ సీఎం వెంట కలికిరి మండలం మాజీ ఎంపీపీ నల్లారి ఆనందరెడ్డి, నాయకులు రెడ్డప్పరెడ్డి, మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగమేశ్వరం బహిరంగ సభను జయప్రదం చేయండి

దువ్వూరు, మే 23, ప్రభాతవార్త:

ఈ నెల 31వ తేదిన కర్నూలు జిల్లా సంగమేశ్వరం వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక పోరాట సమితి అధ్యక్షులు ఏవీ రమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు పైన సిద్ధేశ్వరం వద్ద అలుగును నిర్మిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందన్నారు. 15వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ప్రతి ఏటా రాయలసీమలో 10 వేల కోట్ల దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ విధంగా రాజకీయ పార్టీలు, నాయకులు కృషి చేయడం లేదని విమర్శించారు. నీటి పారుదల ప్రాజెక్టులలోనూ,పరిశ్రమల విశయంలోనూ రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని వీటిపై బహిరంగ సభలో చర్చించేందుకు ఈ నెల 31వ తేదిన సంగమేశ్వరంలో భారీ సభను ఏర్పాటుచేశామని అన్నారు. ఈ సభకు రైతు సోదరులందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు నాయకులు కృష్ణయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ పంపిణీ చేయాలి

సుండుపల్లె, మే 23, ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రేషన్ పంపిణీ చేయాలని తహసిల్దార్ దైవాధీనం తెలిపారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డోర్ డెలివరీ వాహనాలను రద్దు చేసిన కారణంగా చౌక దుకాణాల డీలర్లు అందరూ రేషన్ ఇచ్చే రోజులలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్క డీలర్ తమ చౌక దుకాణాలలో అవకతవకలకు చోటు ఇవ్వకుండా సక్రమమైన పద్ధతి ద్వారా రేషన్ పంపిణీ చేయాలని ఆయన సూచించారు. చౌక దుకాణాలలో బినామీలు లేకుండా డీలర్లు మాత్రమే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ అస్లం భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

సైనిక్ ప్రవేశానికి అర్హత పొందిన శ్రీభువన విద్యాలయం విద్యార్థులు

పీలేరు మే 23 ప్రభాతవార్త:

2025,26 విద్యా సంవత్సరానికిఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో పీలేరు శ్రీ భువన విద్యాలయానికి చెందిన 13 మంది విద్యార్థులు 6వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించినట్లు శ్రీభువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ 05, 2025 ఏప్రిల్ 5న సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. శుక్రవారం తమకు అందిన సమాచారం మేరకు పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు కె. అచ్చుత్ కుమార్ రెడ్డి, వి. అక్షర రెడ్డి, వి. శ్రీదేవి, జి. హిమాన్షు, ఎస్. రయాన్, వి. తన్విరెడ్డి, ఎన్. యస్వంత్, డి. అశ్వంత్ కార్తికేయ, జి. తనుష్, ఆర్. హర్షవర్ధన్, ఎం. హవ్యాస్, బి. ఇంద్రేష్ ఎంపికయ్యారనారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులు సైనిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ తీసుకుని ఈ ఘనత సాధించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. అలాగే, ఈ విజయానికి తోడ్పడిన పాఠశాల బోధన సిబ్బందికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రవేశ అర్హత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇదే స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులు ఇలాంటి ఘనత సాధించాలని ఆకాంక్షించారు.

ఏపీపీటీడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

ఏపీపీటీడీ ఉద్యోగుల సమస్యలపై హెడ్ ఆఫీసులో ఈడీతో సుధీర్ఘంగా చర్చించి సమస్యలను పరిష్కరించడమే కాకుండా 1/2019 సర్కులర్ అన్ని డిపోలలో అమలు చేయించిన శుభ సందర్భంగా జమ్మలమడుగు డిపో కార్యదర్శి శివుడి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయత్వానికి, మేనేజింగ్ డైరెక్టర్‌కు, ఈడీలకు ధన్యవాదాలు తెలిపారు. జమ్మలమడుగు డిపో ప్రెసిడెంట్ బ్రహ్మం మాట్లాడుతూ ఉద్యోగుల శ్రేయస్సులో భాగంగా రాష్ట్ర కమిటీ పలు దపాలుగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఏపీపీటీడీలో ఉద్యోగుల మేలుకోరేది ఒకే ఒక్క అసోసియేషన్ అతిపెద్ద అసోసియేషన్ ఎన్ఎంయూఏ అని రాష్ట్ర అధ్యక్షులు పీవీ రమణారెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మారేమ్మ ఆలయంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు

రామసముద్రం మే 23 ప్రభాతవార్త

రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమల రెడ్డిపల్లె గ్రామం లో వెలిసిన మారేమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయం ముఖ ద్వారం దగ్గర మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసి మారేమ్మ కి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి కృపాకర భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి అమ్మ వారి ఆలయంలో భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు.అలాగే మండల కేంద్రంలోని బిసి కాలనీ నందు వెలిసిన దుర్గలమ్మ ఆలయంలో అమ్మ వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఆలయ పూజారి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పసికందును అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

జమ్మలమడుగు, మే 23, ప్రభాతవార్త:

మైలవరం మండలంలోని ఎం.కంబాలదిన్నె గ్రామంలో చోటు చేసుకున్న దుర్ఘటన చాలా బాధాకరమైందని సీపీఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు, సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్‌లు స్థానిక ఎన్జీవోం కార్యాలయంలో తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గుపడేలా ఉందన్నారు. వీటిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులపైన నిత్యం అఘాయిత్యాలకు పాల్పడుతఉంటే వారికి కఠినమైన శిక్షలు వేయకుండా కేవలం జైలు శిక్షలు మాత్రమే అమలు చేస్తున్నారని ఒక్కసారిగా ఒక చిన్నారిపై లైంగిక దాడి చేసిన వారిని అక్కడే ఉరి తీయాలని అప్పుడే ఇలాంటి ఘోరాలకు పాల్పడే వారికి వెన్నులో వణుకు పుడుతుందన్నారు. వీరికి ఐపీసీ సెక్షన్ 376, 300, 302 శిక్షలు అమలు చేసి ఉరి శిక్షను వేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హోంశాఖామంత్రి స్పందించి ఆ చిన్నారి కుటుంబాన్ని ఆదుకొని చనిపోయిన ఆ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. నిందితున్ని ఉరి లేక ఎన్‌కౌంటర్ చేస్తేనే చిన్నారి మృతికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు నరేంద్ర, మధులు పాల్గొని డిమాండ్ చేశారు.

సాయిరాం అకాడమీలో పేద విద్యార్థి ప్రతిభ

మైదుకూరు, మే 23, ప్రభాతవార్త:

సాయి రామ్ అకాడమీలో పేద విద్యార్థి సైనిక స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాయిగా ప్రతిభ కనపరిచారు.ఇటీవల నిర్వహించిన అల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ నందు మైదుకూరు పట్టణం పొద్దుటూరు రోడ్డులో ఉన్న సాయి రామ్ అకాడమీ స్టూడెంట్ సి.లోకేశ్వర్ రిజిస్టర్ నెంబర్ 251810213774,లో చదువుకొని 300 మార్కులు గాను 270 మార్కులు సాధించి, అల్ ఇండియా లెవెల్ లో 129 వ ర్యాంక్ కైవసం చేసుకొన్నారు. ఈ విజయం పట్ల అకాడమీ డైరెక్టర్స్ బండి దస్తగిరి, శ్రీ కళ మాట్లాడుతూ తమ పై ఎంతో నమ్మకం పెట్టుకొన్న తల్లితండ్రుల లకు ధన్యవాదములు తెలుపుతూ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

హౌసింగ్ కాలనీలు తనిఖీ

సిద్ధవటం మే 23 ప్రభాతవార్త:

గత వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులకు మంజూరైన హౌసింగ్ కాలనీలను శుక్రవారం హౌసింగ్ డిఇ గోపాలకృష్ణ తనిఖీలు చేపట్టారు. మండలంలోని జ్యోతి, ఎస్ రాజంపేట, వంతాటి పల్లె, మూలపల్లి గ్రామాలలో గత వైసిపి ప్రభుత్వంలో మంజూరైన హౌసింగ్ పక్కాగృహాల కాలనీలను హౌసింగ్ శాఖ డీఈ గోపాలకృష్ణ పరిశీలించి లబ్ధిదారులకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా డి ఈ గోపాలకృష్ణ మాట్లాడుతూ హౌసింగ్ శాఖలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణ పనులు జూన్ 10 తేదీ లోపల పనులు పూర్తి చేయాలని ఎస్సీ ఎస్టీ గృహ నిర్మాణవాసులకు అదనంగా ఒక్కొక్కరికి 50వేల రూపాయలు నిర్మాణ పనుల నిమిత్తం మంజూరు అవుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ నెలలో పక్కా గృహాలు ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చెన్నయ్య వర్క్ ఇన్స్పెక్టర్ సునీత పాల్గొన్నారు.

ఎన్ఎంయుఏ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు

మైదుకూరు, మే 23, ప్రభాతవార్త:

ఏపీఎస్ఆర్టీసీ లో ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్ లు, రిమూవల్స్ కు గురవుతూ అన్యాయంగా ఉద్యోగాలు కోల్పోతున్న సమయములో ఎన్ ఎం యు ఏ అగ్ర నాయకులు 2019 లో అప్పటి ప్రభుత్వంతో పోరాడి 1/2019 ఇప్పించి ఉద్యోగులకు భద్రత కల్పించారు.గత 5 సంవత్సరాల్లో దానిని నిలిపి వేశారు. మన రాష్ట్ర నాయకులు ఉద్యోగుల కోసం గేట్ మీటింగ్, నిరాహార దీక్షలు, అనేక వినతి పత్రాలు ద్వారా యాజమాన్యాని ఒప్పించి 1/2019 సర్కులర్ పునరుదరించి ఆర్టీసీ లో 48 వేల ఉద్యోగులకు ఊరట కల్పించి చిన్న తప్పిదాలకు పెద్ద శిక్షలు విధించడానికి స్వస్తి చెప్పడానికి ఎన్ ఎం యు ఏ రాష్ట్ర నాయకులు చేసిన కృషికి కృతజ్ఞత గా మైదుకూరు డిపో ఉద్యోగులు గేట్ మీటింగ్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో డిపో కన్వీనర్ శీనయ్య, డిపో ప్రెసిడెంట్ నాగరాజు, గ్యారేజ్ సెక్రటరీ రాయుడు, ట్రెజరర్ రాయుడు,వెంకటేశ్వర్లు, జి సి ఎం రెడ్డి, కొండయ్య, గంగాధర్,షరీఫ్, ఎంఎస్ రాయుడు, కె ఎం ఎం రెడ్డి, జె ఎస్ రావు, శివయ్య, జి ఆర్ ఎస్ రెడ్డి, ఆచారి, వినోద్,బాబు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

మోడల్ డిఎస్సీని జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్, మే 23, ప్రభాత వార్త

ఈ నెల 28వ తేదిన మోడల్ డిఎస్సీ పరీక్ష నిర్వహించనున్నట్లు దీనిని జయప్రదం చేయాలని డీవైఎస్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని తెలిపారు. స్థానిక సుందరయ్య భవనం నందు నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ డీవైఎఫ్ఎ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో డిఎస్సీ నోటిఫికేషన్ సాదించడం జరిగిందని తెలిపారు. మోడల్ డిఎస్సీ పేపర్ను ప్రముఖ విద్యావేత్త లక్ష్మణ రావు తయారు చేశారని, ఇది డిఎస్సీకీ ఎంతగానో ఉపయోగపడతుందన్నారు. 50 రూపాయలు పరీక్షలు ఫీజు చెల్లించి ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9059414222, 7799506227 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పురపాలక సంఘ కార్యాలయం హెచ్చరిక

మైదుకూరు, మే 23, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణం దిన దిన అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోజురోజుకు పట్టణంలో చెత్త ఎక్కువ అవుతున్నది. అందులో భాగంగా కడప రోడ్డు నందు గల మేధా కాలేజ్ నాగమణి హోటల్ సమీపాన, వీధి ప్రారంభంలో వ్యాపారస్తులు మరియు ప్రజలు వారి వెస్టేజ్ మరియు చెత్తను కుప్పలు కుప్పలుగా పోయుచు, ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణకు, రవాణాకు, పాదచారులకు ఆటంకం కలిగించుచున్నారు.ముఖ్యంగా చుట్టుపక్కల హోటల్లో గల వేస్టేజ్, బేకరీల వేస్టేజ్,హోట్ చిప్స్ వేస్టేజ్,అరటి మండి వేస్టేజ్,మెడికల్ షాపుల వేస్టేజ్,బుక్ షాపుల వేస్టేజ్,తోపుడు బండ్ల వ్యాపారుల వెస్టేజ్,ఫ్రూట్స్ మరియు వెజిటబుల్ వెస్టేజ్,ఇళ్లల్లో జరుగు ఫంక్షన్ ల వేస్టేజ్ తదితరముల అన్ని రకాలు వెస్టేజ్ మరియు చెత్తను నాగమణి హోటల్ దగ్గర వేయుచున్నట్టు మున్సిపాలిటీ వారు గుర్తించడమైనది. కావున నేటి నుండి అక్కడ చెత్త వేయడం పూర్తిగా నిషేధించడమైనది కావున ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ అక్కడ చెత్త వేయి వారిపై, వ్యాపారస్తులపై భారీ జరిమానాలు విధించి, ప్రజారోగ్య చట్ట ప్రకారము మరియు మున్సిపల్ చట్ట ప్రకారము సంబంధిత వ్యక్తులు, వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుంది. మైదుకూరు పట్టణమును పరిశుభ్రంగా ఉంచుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మైదుకూరు పురపాలక సంఘం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అమ్మాయి తలలో పేలా?

చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది. పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

తడి లేకుండా.. ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

పేలు లేకుండా... తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

నిగనిగలాడేలా: కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి.

బదిలీల సమస్యలను పరిష్కరించాలి

కొండూరు శ్రీనివాసరాజు, రాష్ట్ర అధ్యక్షుడు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్

రాయచోటి మే 23 ప్రభాతవార్త

ఆన్లైన్ ద్వారా బదిలీలకు దరఖాస్తు చేయడంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు , ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు లు పాఠశాల విద్యా కమిషనర్ కె. విజయరామరాజు ను కోరారు. నేడు మంగళగిరిలోని స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం విద్యా భవన్ యందు కమిషనర్ శ్రీ కె. విజయ రామరాజు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధాన ప్రతిపాదనలు ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రతి ఏడాది అదనపు పాయింట్లు కేటాయించాలి. 2017లో బదిలీ ద్వారా వచ్చిన వారికి సంవత్సరాల పాయింట్లు కేటాయించకపోవడం అన్యాయమని, వారిని లాంగ్ స్టాండింగ్‌గా పరిగణించాలన్నారు. గతంలో అన్ని సంఘాలతో జరిగిన చర్చల ప్రకారం, +2 ఉపాధ్యాయులకు బదిలీలు ఉండవని నిర్ణయించినప్పటికీ, ఇప్పుడు వారిని బదిలీ చేయడం సరికాదని తెలియజేశారు.లాంగ్వేజ్ పండిట్‌లను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు:

ఉపాధ్యాయ బదిలీలలో తలెత్తే సమస్యల పరిష్కారానికి అన్ని జిల్లాల విద్యాశాఖ కార్యాలయాల్లో "గ్రీవెన్స్ సెల్" ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులకు కమిషనర్ స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు అదనపు పాయింట్లు చట్టం అమలు తేది నుంచి వర్తిస్తాయని, లాంగ్వేజ్ పండిట్ల సమస్యకు బదిలీలు పూర్తయిన వెంటనే ఒక శాశ్వత పరిష్కారం కనుగొంటామని, బదిలీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ప్రతి జిల్లాలోనూ అనుభవజ్ఞులైన వారిచే గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామని సంఘ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ..రాష్ట్ర కార్యదర్శి గి. సురేష్ కుమార్.., ..చిత్తూరు జిల్లా విగితి అధ్యక్షులు జు. జయ ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు.

పిల్లలకు బోర్డ్‌గేమ్‌లో పౌరాణిక కథలు!

రామాయణ, మహాభారతాలు పౌరాణిక గాథలే కావచ్చు. కానీ, వాటినుంచి నేర్చుకోవాల్సిన జీవన నైపుణ్యాలు ఎన్నో ఉన్నాయి. అందుకే, వాటిని పసిప్రాయంలోనే పిల్లలకు పరిచయం చేయాలనుకున్నారు పిల్లల వైద్య నిపుణురాలు, చైల్డ్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్.. డాక్టర్ అమూల్య మైసూరు. కానీ, కథలుగా చెబుతామంటే ఈ కాలం పిల్లల వినరు కదా! అందుకే వాటిని బోర్డ్‌గేమ్‌ల రూపంలో తీసుకొచ్చారీమె.

ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. దాంతో పిల్లలకు అనేక విషయాలు నేర్చుకునే వీలుండేది. కానీ, ఇప్పటి పిల్లలకు ఆ అవకాశం తక్కువ. దీంతో డిజిటల్ స్క్రీన్లకు అలవాటు పడిపోయి అనేక జీవన నైపుణ్యాలు నేర్చుకోవడంలో వెనకబడుతుతన్నారు. అందుకే మన సంప్

మల్లూరమ్మా చల్లంగా చూడమ్మా

చిన్నమండెం మే 23 ప్రభాతవార్త:

మండలంలోని మల్లూరు గ్రామం మాండవ్య నది ఒడ్డున వెలసిన మహిమాన్వితురాలు మల్లూరమ్మ దేవతకు శుక్రవారం భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జంతుబలులు ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహాభారతం జరుగుతున్న నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మల్లూరమ్మా చల్లంగా చూడమ్మా అంటూ మొక్కుకున్నారు. అర్చకులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

నేడు నిర్వహించే మినీ మహానాడుకు తరలిరండి

నియోజకవర్గ ఇన్చార్జ్ జై చంద్ర రెడ్డి పిలుపు

కురబలకోట మే 23 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి అధ్యక్షతన నేడు శనివారం నిర్వహించతలపెట్టిన మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ కురబలకోట మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం అంగళ్లులోని భారత్ కల్యాణ మండపం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ శనివారం ఉదయం పదిగంటలకు ములకలచెరువులోని కేజీఎన్ కల్యాణ మండపంలో మినీ మహానాడు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై దిగ్విజయం చేయాలన్నారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మినీ మహానాడును విజయవంతం చేయాలన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని తెలుగుదేశం పార్టీ సత్తా మరోమారు నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు, నవ్యాంధ్ర నిర్మాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలల సాకారం కోసం అందరూ ఐక్యతతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు, నాయకులు వాసుదేవనాయుడు, మెడికల్ షాప్ రమేష్, శివారెడ్డి, శ్రీనివాసులు, బయారెడ్డి తదితరులు ఉన్నారు.

చౌక దుకాణాలకు సకాలంలో సరుకులు అందించాలి

లక్కిరెడ్డిపల్లి మే 23 ప్రభాతవార్త

గోదాము తనిఖీ చేస్తున్న డిఎస్ఓ రఘురాం

మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలకు నాణ్యమైన సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని గోదాము ఇంచార్జ్ మల్లికార్జున బాబుకు ఆదేశించారు. గోదాములో నిలువ చేయబడిన నిత్యవసర వస్తువుల తయారి తేదీ మరియు సరుకుల ముగింపు తేదీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గోదాము దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జి మల్లికార్జున బాబు, డిటి శివప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమను పై మహానాడులో స్పష్టమైన హామీ ఇవ్వాలి

ఎడ్యుకేషన్ మే 23 ప్రభాతవార్త :

విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు నిర్లక్ష్యనికి గురవుతుందని, అదేవిధంగా కడప బెంగుళూరు రైల్వే పనులు ముందుకు సాగకపోవడం దారుణమని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో భారీ ఉక్కు పరిశ్రమ నిర్మాణము మరియు బెంగళూరు కడప రైల్వే పనులు అమరావతి వరకు పొడగించాలని కోరుతూ కడప నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవ రెడ్డి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మరియు తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డికి వినతి ఎ త్రం సమర్పించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన విభజన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల అనంతరం కడప ఉక్కు పై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కడప ఉక్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలన్నారు. . ఈ కార్యక్రమంలో నాయకులు సగిలి గుర్రప్ప, శ్రీనివాసులు, జయవర్ధన్, కృష్ణ, డబ్ల్యూ రాము, రసూల్,గోపి, నాగేంద్ర, జగదీశ్, నాగరాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడును జయప్రదం చేయండి

కురబలకోట మే 23 ప్రభాతవార్త

తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో నిర్వహించే మినీ మహానాడుకు తరలిరావాలని టిడిపి ఇంర్జ్ జయచంద్ర రెడ్డి, సీటు మల్లికార్జునలు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న నియోజకవర్గం ములకలచెరువులో నిర్వహించ మినీ మహానాడుకు వేలాది మందిగా తరలిరావాలని ఆయన సూచించారు. కడపలో ఈ నెల 27 28 29 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించ మహానాడులో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి తో పాటు సీడ్ మల్లికార్జున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనికీ చేసిన భానుప్రసాద్

రామసముద్రం మే 23 ప్రభాతవార్త

మండలం చెంబకూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో భాను ప్రసాద్ తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయానికి విధులకు హాజరుకావాలని, సచివాలయంలో ఆధార్ సేవలు పెంచాలని, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ సకాలంలో పరిష్కరించాలని, సచివాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మనమిత్ర వాట్సాప్ సేవలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా గజ్జలవారి పల్లె ఎస్ డబ్ల్యూ పీసీ పెడ్డును పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు. అలాగే పలు సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడిఓ భానుప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్,ఎంపిటీసీ విశ్వ నాథ్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్,కాప్పల్లె సెక్రటరీ బాబామస్తాన్ సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

మదనపల్లి మే 23 ప్రభాతవార్త

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో మదనపల్లి రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రెండవ అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సు కు దేశ విదేశాల నుండి మొత్తం 100 పత్రాలు సమర్పించబడినవి ముఖ్యంగా దుబాయ్ ఐర్లాండ్ దేశాలతో పాటు భారత్ లోని వివిధ రాష్ట్రాల నుండి పరిశోధకులు పాల్గొన్నారు, అందులో 80 పత్రాలు ఎంపికై ఐసబిన్ నెంబరతో కూడిన సదస్సు సమావేశ గ్రంథంలో ప్రచురితమయ్యాయి. ఈ పత్రాలు ముఖ్యంగా మిషన్ లెర్నింగ్, డీప్ లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోగ్రఫీ, నానో టెక్నాలజీ మరియు మెటీరియల్ సైన్స్ లాంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో అధ్యయనానికి సంబంధించి ఉన్నాయి. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ అజయ్ కుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఐఐటి తిరుపతి, మాట్లాడుతూ పరిశోధనల ప్రాముఖ్యతను వివరిస్తూ అంతర్జాతీయ స్థాయిలో భారత విద్యా వ్యవస్థ ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు యువ శాస్త్రవేత్తలు,విద్యార్థులు ఇటువంటి సదస్సులో ద్వారా ప్రతిభను ప్రదర్శించగలుగుతారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధికి పరిశోధన అవసరమని కాలనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త అభ్యాసల పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు మాట్లాడుతూ ఈ సదస్సు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. కన్వీనర్ డాక్టర్ పి గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన అన్ని శాఖల అధ్యాపకులు పరిశోధకులు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా విశేషమైన సదస్సులు నిర్వహించే దిశగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ డాక్టర్ టి అమర్నాథరెడ్డి, వై అరుణ్ కుమార్ రెడ్డి, దేవిక, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్లెట్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

జూన్ 1న ప్రతిభా పురస్కారాలు

ప్రొద్దుటూరు మే 23 ప్రభాతవార్త

ప్రతిభగల తొగటవీర క్షత్రియ విద్యార్థులకు జూన్ 1న ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు శ్రీ చౌడేశ్వరి తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ తెలిపారు. ఈ ప్రతిభా పురస్కారాలకు సంబంధించి విద్యార్థులు ఆదివారం లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక తొగటవీరక్షత్రియ కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని మున్సిపల్, జెడ్పీహెచ్ఎస్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివి 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు, స్థానిక కళాశాలల్లో ఇంటర్ చదివి ప్రతిగ్రూపులో 75 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులు. ట్రిపుల్ ఐటిలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.4000, ద్వితీయ బహుమతిగా రూ.8000, తృతీయ బహుమతిగా రూ.2500 అందిస్తామన్నారు. అలాగే జెఈఈ మెయిన్స్, నీట్ లో 5000లోపల ర్యాంక్ వచ్చిన వారిక నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని, 2020 తరువాత పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్నామన్నారు. అర్హులైన తొగటవీర విద్యార్థులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో తమ దరఖాస్తులను అందించాలన్నారు. అర్హులైన తొగట విద్యార్థులకు జూన్ 1న కళ్యాణ మండపంలో ప్రముఖుల చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9849203829 నంబరుకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి చౌడం వెంకటరమణ, ఉపాధ్యక్షుడు ఉమ్మడిశెట్టి చౌడయ్య, బొలిశెట్టి రామయ్య, చిన్న పుల్లయ్య, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, గోవిందు, తులసీ ఈశ్వరయ్య. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చూపూరి బాలయ్య, సభ్యుడు కొటయ్య పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

జనసేన కిట్ల అందుకున్న వారితో యల్లటూరి శ్రీనివాసరాజు

రాజంపేట అర్బన్, మే23 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు శుక్రవారం రాజంపేటలో క్రియాశీలక సభ్యత్వాల పంపిణీ కార్యక్రమాన్ని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి దశాబ్ద కాలంగా గ్రామ స్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్న జన సైనికుల కోసం, వారి కుటుంబాలను రక్షించాలన్న ఉన్నత ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం గొప్పదన్నారు. ఈ సభ్యత్వం ద్వారా ప్రతి సభ్యుడికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా, అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం 50,000 అందే విధంగా చేయడం ద్వారా పార్టీ శ్రేణుల పట్ల పార్టీ అధినేత కున్న అపారమైన అభిమానాన్ని స్పష్టం చేస్తుందన్నారు. క్రియాశీలక సభ్యత్వాలు విజయవంతంగా ప్రచారం చేసి, ప్రజల్ని చైతన్య పరచడంలో క్రియాశీలక వాలంటీర్లు అహర్నిశలు శ్రమించారన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో ఇంకా ఎక్కువ మందిని పార్టీలోకి ఆహ్వానించి, బలమైన మద్దతును ఏర్పరచే దిశగా కృషి చేస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు,భావజాలం నచ్చి, ఆయన నిజాయితీపై నమ్మకంతో పార్టీ కోసం పని చేస్తున్న వారిని ఎల్లప్పుడూ జనసేన పార్టీ ఆదరిస్తుందన్నారు. అలాంటి ప్రతి కార్యకర్తకు జనసేన గుండెల్లో చోటు ఉంటుందని స్పష్టం చేశారు.

దళిత విద్యార్థిపై దాడి కేసులో నిందితులను అరెస్ట్ చేయాలి

పీలేరు మే 23 ప్రభాతవార్త :

తిరుపతిలోని యూత్ హాస్టల్ నందు శుక్రవారం రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి. రాజ్ కుమార్, మునీంద్ర నాయక్, సరస్వతమ్మ, ఆరుద్ర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ జేమ్స్ పై దాడి కేసు ఈనెల 16వ తేదీన నమోదు చేసినప్పటికీ ఈ కేసులోనే ముద్దాయిలను ఇంతవరకు అరెస్ట్ చేయక పోవడం చాలా బాధాకర విషయం అని వీరు మండిపడ్డారు. అట్రాసిటీ చట్టం బలంగా ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అని అనడానికి జేమ్స్ కేసు నిదర్శనమని అదేవిధంగా అట్రాసిటీ కేసుల విషయంలో పోలీస్ శాఖ వారు విచారణలో జాప్యం చేస్తుండడం వలన అట్రాసిటీ కేసులో బాధితులకు న్యాయం జరగడంలేదని తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్ గా తిరుపతి ఎక్కువ యూనివర్సిటీ లో ఉండడంతో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యు. జి .సి) నియమ నిబంధనలకు ప్రకారం రాయలసీమలో ఉన్న యూనివర్సిటీలను యు.జి.సి కమిషన్ సందర్శించాలని వీరు కోరారు. టీటీడీ లో ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగాలకు పదోన్నతి కల్పించాలని, దళిత, గిరిజన గోవిందం పేరుతో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఆలయాలు ,వివాహ మండపాలు నిర్మించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ కొరకు అధికారులు పనిచేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు శేషాద్రి, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరలక్ష్మి, బైపల్లి గంగాధర్, చిరంజీవి, నాగలక్ష్మి, ఎల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

తాసిల్దారుగా తిరుమల బాబు

సిద్ధవటం మే 23 ప్రభాతవార్త

సిద్ధవటం మండల తాసిల్దారుగా ఆకుల తిరుమల బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప ఆర్డీవో ఆఫీసు నందు డిప్యూటీ తాసిల్దార్ గా పని చేస్తూ పదోన్నతి పై సిద్ధవటం తాసిల్దార్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

యోగపై అవగాహన విజయవంతం చేయండి

తంబళ్లపల్లె మే 23 ప్రభాతవార్త ః

మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగపై అవగాహన విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన అధికారుల సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికార యంత్రాంగం మూడు రోజుల శిక్షణా తరగతులలో పాల్గొని తదుపరి సచివాలయాల పరిధిలో యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వచ్చే నెల ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు పాల్గొనే యోగ సందర్భంగా మండలంలో సైతం రికార్డు స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏవో థామస్ రాజా, ఏఈలు వినోద్ కుమార్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌షాపు వద్దే బియ్యం పంపిణీ

గాలివీడు, మే 23(ప్రభాతవార్త):

జూన్ 1వ తేదీ నుండి రేషన్‌షాపుల వద్దనే బియ్యం పంపిణీ జరుగుతుందని తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఇంటి వద్ద రేషన్ పంపిణీ ఉండదని, రేషన్ షాపుల వద్దకు వెళ్లి లబ్ధిదారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీలోపు ఉదయం 8 గంటల నుండి 12 వరకు, మధ్యాహ్నం, సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు విధిగా పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అందులో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానబడ్డ వారికి ఇంటివద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలాజీ, డీలర్లు పాల్గొన్నారు.

వరిలో విత్తన శుద్ధితో తెగుళ్ళ నివారణ

సిద్ధవటం మే 23 ప్రభాతవార్త

వరి నారు పోసే ప్రతి రైతు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవాలని, తద్వారా విత్తనం, భూమి ద్వారా సంక్రమించే తెగుళ్ళను నివారించవచ్చునని బడ్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ తెలిపారు. మండలంలోని పెద్దపల్లి, బొగ్గడివారిపల్లె, మాధవరం2 రైతు సేవా కేంద్రాలను శుక్రవారం బడ్వేల్ ఏడీఏ నాగరాజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతల సుకీభవ అర్హులైన రైతుల జాబితాను పరిశీలన ప్రక్రియను సమీక్షించామన్నారు. ఈ ప్రక్రియను ఈనెల 24వ తేదీ లోపు పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. అలాగే మట్టి నమూనాలను సేకరించడం పూర్తి చేసి 24వ తేదీ రైతుల జాబితాతో సహా ఊటుకూరులోని భూసార పరీక్షా కేంద్రంలో సబ్మిట్ చేయాలని సిబ్బందికి సూచించారు. జూలైలో పసుపు సాగు చేస్తారని కనుక అంతకు ముందే నవధాన్యాల విత్తనాలతో పిఎండిఎస్ సాగు చేపట్టాలని తద్వారా భూసార వృద్ధి, సేంద్రియ కర్బనం శాతం పెరుగుతుందన్నారు. రైతు పొలంలో కనీసం 1శాతంసేంద్రియ కర్బనం ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ 50 శాతం సబ్సిడిపై పంపిణీ చేస్తున్న జనుము విత్తనాలకు ఇతర పప్పు దినుసులు, నూనె గింజలు, ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, వంటి ఇతర రకాల విత్తనాలు కలిపి సాగు చేయడం రైతులు అలవాటు చేసుకోవాలని తెలిపారు.

వాలుకు అడ్డంగా దుక్కులు దున్నాలి

రామాపురం మే 24. ప్రభాతవార్త

భూమిని వాలుకు అడంగా దుక్కులు చేయడం వల్ల వర్షపునీరు భూమిలోకి ఇంకిపోతాయని మండల వ్యవసాయ అధికారిని నాగమణి రైతులకు సూచించారు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పంటలు సాగుచేయు రైతులు ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు వస్తున్నాయని రైతులు భూమిని వాలుకు అడ్డంగా దిక్కులు చేయడంవల్ల వర్షపు నీరు భూములకి ఇంకిపోతాయన్నారు భూమి సారతం అవడానికి పిల్లి పి సరా అట్టు జీలుగు అలాంటి కలిపి దిక్కు చేయాలని అన్నారు ప్రస్తుతం వర్షాలు వస్తున్నాయని రైతులు సకాలంలో పొలాలను దిక్కులుచేసుకోవాలని అన్నారు విత్తనాలు కొనుగోలు సమయంలో వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి కొనుగోలు చేయడం ఉత్తమంఅన్నారు విత్తన శుద్ధి తప్పక చేయాలని ఆమె రైతులకు సూచించారు.

రోడ్డు విస్తరణ పనుల్లో విద్యుత్ అంతరాయం

ముద్దనూరు, మే 23, ప్రభాతవార్త:

పట్టణంలో శనివారం నాడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ గుత్తి శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యుత్ నిర్వహణను బట్టి విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మదనపల్లి మే 23 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మున్సిపాలిటీలో డైలీ వేజెస్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకి గత నాలుగు నెలల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకి నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వక పోవడంతో వారు ఏ విధంగా కుటుంబ పోషణ చేయాలి అని, వారికి కనీస వేతనం రూ.26 వేలు, కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె మే 20వ తారీకున జరగవలసిన సమ్మె జులై 9 వ తేదీకి వాయిదా పడడం జరిగింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి ప్రధాన కార్యదర్శి నాగరాజు. మధు. ఓబులేష్. శేఖర. నందు. శ్రీరాములు. ప్రమీల. అన్నపూర్ణ. అనురాధ. ఈశ్వరమ్మ. శివ. తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనసైనికులకు భరోసా కల్పించడమే ధ్యేయం

మదనపల్లి మే 23 ప్రభాతవార్త

కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జన సైనికులకు, వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ దారం అనిత అన్నారు. శుక్రవారం పట్టణం లోని ఎ వి నాయుడు కాలనీలో ఆమె క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ప్రమాద, జీవిత బీమా పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం సభ్యత్వం కేవలం వందల్లో మాత్రమే ఉందని, రెండో సంవత్సరం అది వేలల్లోకి చేరిందని, మూడో సంవత్సరం లక్షల్లోకి వచ్చిందని, ఈ ఏడాది పది లక్షల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వ నమోదు సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరి ప్రసాద్, కుప్పాల శంకర,తుపాకుల ధరణి, శ్రీనాథ్, పురుషోత్తం, అనిల్,పూల ప్రసాద్, గంగరాజు సుధాకర్, రమణ, మల్లికార్జున్, రెడ్డెప్ప, వెంకటేశ్, ఉదుత వాణి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్బరాయుడుకు డాక్టరేట్ ప్రదానం

బి.సి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నాగమల్లేష్..

కడప కార్పొరేషన్ మే 23 ప్రభాతవార్త:

ఆరోగ్యరంగంలో సాంకేతిక ప్రగతికి దోహదం చేసే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్ డి)

నవధాన్యాలు విత్తన గుళికలు తయారుపై అవగాహన

సుండుపల్లి, మే 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మడితాడు యూనిట్ లోని మడితాడు వివో 1, నందు కేఏపి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రెండో, పిఎండిఎస్, నవ ధాన్యలు, విత్తన గుళికలు తయారు విధానం గురించి, అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో విహెచ్ఎ రామకృష్ణ పాల్గొని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, నేడు వ్యవసాయం నకు అధిక పెట్టుబడి అవుతుందని, అందువల్ల ప్రతి రైతు తక్కువ ఖర్చుతో పిఎండిఎస్ విధానంలో నవ ధాన్యలు వేసుకొని అలాగే కాషాయాలు ద్రాణాలు వాడి వ్యవసాయం చేయాలనీ తద్వారా మన ఆరోగ్యం కాపాడు కోవచ్చునని వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం లో పిఎండిఎస్ విధానాన్ని అవలంభించి గత రెండు సంవత్సరాలగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నా ఎగువ నాయనివారిపల్లికు చెందిన కొండయ్య నాయుడును, అలాగే ఎన్ఓఎన్ ఏపిసిఎంఎఫ్ గ్రామం రాయవరం జంగం పల్లికు చెందిన రైతు వీర భద్రయ్య ను, శాలువ కప్పి సన్మాంచడం జరిగింది. ఇందులో ఎన్ఎఫ్ఐలు నవీన్, కోటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జి ఎస్. వెంకటయ్య, ఐసిఆర్‌పిలు శివరాం ప్రసాద్, వీరనా గయ్య, రామచంద్ర, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, విఓఏ లు రమణమ్మ, నాగమునెమ్మ, నాగేశ్వరి, ఎస్‌హెచ్‌జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలి

లక్కిరెడ్డిపల్లె మే 23: ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, ఈ విషయంలో ప్రజలలో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎంపీడీఓ, డిఎల్పిఓ మరియు పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు శుక్రవారం లక్కిరెడ్డిపలే అనంతపురం పంచాయతీలోని చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరు పంచాయతీ పరిధిలో ఎన్ని హాబిటేషన్స్, ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంతమంది క్లాప్ మిత్రలు ఉన్నారు, రోజువారీ చెత్త సేకరణ చేస్తున్నారా, వారానికి ఎన్ని రోజులు చెత్త సేకరణ కు వెళ్తున్నారు, ఎన్ని వాహనాలు ఉన్నాయి, సేకరించిన చెత్త సెగ్రిగేషన్ చేస్తున్నారా లేదా, నేడు సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేశారు అని కలెక్టర్ ప్రశ్నించగా పంచాయతీ సెక్రటరీలు సరిగా సమాధానాలు ఇవ్వలేకపోవడంతో పాటు రోజువారి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఈ అంశంలో పలుమార్లు వీసీల ద్వారా మరియు సమావేశాల ద్వారా వారికి చెత్త సేకరణ పై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెత్త సేకరణ లో భాగంగా నేడు సేకరించాల్సిన ఇళ్ళ నుంచి చెత్త సేకరించకపోవడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఉన్నత అధికారుల ఆదేశాలు కూడా పాటించకపోవడంతో అనంతపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎం.మధుసూధన మరియు మద్దిరేవుల గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎం.ఎన్.రజనీష్ రెడ్డిలను సస్పెండ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణకు వెళ్లే గ్రీన్ అంబాసిడర్ లతో కలిసి పంచాయతీ సెక్రెటరీ ప్రతి

రోజు కనీసం 100 ఇండ్లకు వెళ్లాలని సూచించారు. సేకరించిన చెత్తను తప్పనిసరిగా సెగ్రిగేషన్ చేయాలని, అలా చేయకుండా డంప్ చేయరాదని సూచించారు. వీటిపై ఈవోపిఆర్డి ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యవసాయ ఉద్యాన పంటల పై సమీక్షిస్తూ... మండలంలో ఎంతమంది రైతులకు నూతన మరియు రెన్యువల్ సీసీ ఆర్సి కార్డులు జారీ చేశారు, ఇంకను ఎంతమందికి జారీ చేయాల్సి ఉంది, మండలంలో ఎంత విస్తీర్ణంలో వ్యవసాయ ఉద్యాన పంటలు సాగవుతున్నాయి, ఈక్రాప్ ద్వారా నమోదు చేసిన వాటిలో ఎంత మేర ఫల సాయం వచ్చింది, ఉపాధి హామీలో ఉద్యానవన మొక్కల పెంపకం, రైతుల గుర్తింపు, నమూనాల పరీక్ష తదితర అంశాలలో వ్యవసాయ ఉద్యానవన గ్రామ అసిస్టెంట్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ శాఖ సమీక్షలో భాగంగా గత వారం రోజుల ప్రగతిని సమీక్షించారు. మండలంలో ఎక్కడైనా త్రాగునీటికి ఇబ్బంది ఉందా, ఏ ప్రాంతాలలో రవాణా చేస్తున్నారన్న వివరాలను సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శివయ్య, డీఎస్ఓ రఘురాం, ఇంచార్జ్ ఎంపీడీవో ఉషారాణి, తాసిల్దార్ శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఏడి ఏ, ఏవో రమేష్ బాబు హర్టికల్చర్ అధికారిని నాగమణి, ఏపీవో ఢిల్లీ బాబు, ఏపిఎం నిరంజన్, ఎంఈఓ టు వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ కుమార్, సచివాలయ పంచాయతీ సెక్రెటరీలు వీఆర్వోలు వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించని పెట్రోల్ బంకుకు లక్షన్నర జరిమాన

(వసతులను వాడుకోనివ్వకుండా అడ్డుకున్న సిబ్బంది కేసులో)

(కేరళ వినియోగదారుల ఫోరం తీర్పు)

బద్వేలు లీగల్, మే 23 ప్రభాతవార్త :

భారత్ పెట్రోలియం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం దేశంలోని ప్రతి పెట్రోల్ బంకు వద్ద వినియోగదారుల కోసం ఉచితంగా స్వచ్ఛమైన త్రాగునీరు, టాయ్‌లెట్లు, ట్రైర్లలో ఉచితంగా గాలి నింపడం, ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఉంచడం లాంటి ఖచ్చిత మార్గదర్శకాలను పాటించని ఫిల్లింగ్ స్టేషన్ల/పెట్రోల్ బంకుల యజమానులపై తప్పనిసరి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా వినియోగదారుల ఫోరంలను ప్రతి ఒక్క పౌరుడు ఆశ్రయించవచ్చు. కేరళ రాష్ట్రానికి చెందిన ఓ ఉపాధ్యాయురాలు తనకు అసౌకర్యం కలిగించడమే కాకుండా పెట్రోల్ బంకు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పడంపై ఆమె నిలదీయడమే కాకుండా హక్కులపై అవగాహన వున్న ఆమె తనకు ఎదురైన అసౌకర్యంపై వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేసి విజయం సాధించి పెట్రోల్ బంకు యజమానికి చక్కటి గుణపాఠం నేర్పించారు. వివరాలలోకి వెళితే... పతనంతిట్ట ప్రాంతానికి చెందిన ఓ ఉపాధ్యాయురాలు గత సంవత్సరం మే నెల 8వ తారీఖు రాత్రి 11 గంటల సమయంలో కారులో ప్రయాణిస్తూ కోజికోడ్ జిల్లా వయోలీలోని పెట్రోల్ బంకు నందు తన వాహనానికి పెట్రోల్ పట్టించుకొను సమయంలో ఆమె అత్యవసరంగా టాయ్‌లెట్‌కు వెళ్ళాల్సిన అవసరం వచ్చి బంకు ప్రాంగణంలో ఉన్న టాయ్‌లెట్ డోర్‌కు తాళం వేసి వుండటాన్ని గమనించిన ఆమె తాళం తీయాల్సిందిగా సిబ్బందిని కోరడంతో అది మరమ్మత్తులు చేయించవలసి వున్నదని, అందులోను దాని తాళం పెట్రోల్ బంకు యజమాని వద్ద ఉందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆమె వారితో వాగ్వాదానికి దిగి కేరళ పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 112 కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని వివరించగా బంకు వద్దకు చేరుకున్న పోలీసులు తాళం వేసి వున్న టాయ్‌లెట్ డోర్‌ను తెరిపించగా టాయ్‌లెట్స్ చెడిపోలేదని, రిపేరీలో లేవనే విషయాన్ని ఆమె గమనించి తనను ఇబ్బంది పెట్టి ఎంతో మానసిక క్షోభకు గురిచేసిన బంకు యజమాని, సిబ్బంది తీరు పట్ల ఆవేదనతో పతనంతిట్ట జిల్లా వినియోగదారుల ఫోరంలో పిర్యాదు చేయగా 10 నెలల పాటు విచారణ కొనసాగించి టాయ్‌లెట్లు వినియోగించుకోకుండా అడ్డుకున్నందుకు బాధితురాలికి ఒక లక్షా యాభై వేలు రూపాయలు జరిమానాగా చెల్లించాలని మరియు కోర్టు ఖర్చుల నిమిత్తం మరో 15 వేలు రూపాయలు చెల్లించాలని పెట్రోల్ బంకు యజమానిని సదరు వినియోగదారుల ఫోరం ఆదేశిస్తూ ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పు దేశంలోని ప్రతి ఒక్క పెట్రోల్ బంకు సిబ్బంది, యజమాని భారత్ పెట్రోలియం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించి ప్రజల సౌకర్యమే పరమావధిగా భావించి నడుచుకోవాలని ఈ తీర్పు వారికి ఓ గుణపాఠం అని పలువురు వ్యాఖ్యానించారు.

తెలుగోడి వేడుకకు తరలిరండి

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు మే 23 ప్రభాతవార్త :

చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం, చెర్లోపల్లి గ్రామాల పరిధిలో ఈ నెల 27 28 29 తేదీలలో తెలుగు నేల పులకించేలా, పసుపు జెండా రెపరెపలాడేలా ఘనంగా జరగనున్న మహానాడు కార్యక్రమానికి పనులను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆయన గురువారం కడప పబ్బాపురం చేరుకుని అక్కడ శరవేగంగా జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుతోపాటు అక్కడున్న టిడిపి శ్రేణులతో కలసి చర్చించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు రాకపోకలను వివరిస్తూ 29న జరిగే బహిరంగ సభను ఉద్దేశించి చర్చించారు. ఏడాదికోసారి ఏర్పడే అరుదైన వేదిక, తెలుగు యువతను ఏకం చేసే ఏకైక పండుగ, కడప గడపపై జరగనున్న మహానాడు సంరంభానికి సిద్ధం కావాలని మహానాడు కార్యక్రమానికి తరలివచ్చే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు ధరించి రావాలని అందరికి ఆహ్వానం పలికారు. కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి జన సమీకరణ కమిటీలో సభ్యులుగా చోటు దక్కడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ పేతానికి కృషి చేస్తూ రాష్ట్రంలో తిరుగులేని పార్టీగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అరెస్టు భయంతో జగన్ నంగనాచి మాటలు

మద్యం స్కాంలో సంబంధం లేదనడం సిగ్గుచేటు... బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ నాయుడు

రాజంపేట అర్బన్, మే23 ప్రభాతవార్త

దేశమంతా డిజిటల్ చెల్లింపులతో ప్రతిరంగం దూసుకుపోతుంటే జగన్ హయాంలో మాత్రం వేల కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలకు సంబంధించి నగదు లావాదేవీలు జరగడం ఆయన అవినీతికి ప్రత్యక్ష సాక్షమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్ తో చేసిందంతా చేసినేడు సుద్దపూస నంగ నాచిమాటలు మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. శుక్రవారం రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిన్న మాట్లాడుతూ లిక్కర్ స్కామ్‌లో తనకేమి సంబంధం లేదని అరెస్టు భయంతో మీడియా ముందుకు చాలా రోజుల తర్వాత వచ్చి సత్య హరిశ్చంద్రుడు లాగా శుద్ధ పూస మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అధికారులు సంతకంతో జీవోలు విడుదల అవుతాయి కానీ డైరెక్ట్ గా ముఖ్యమంత్రి మంత్రులు పాలసీ మేకింగ్ లో ఎక్కడా సంతకాలు ఉండవనేది ఐదేళ్లు సీఎంగా పనిచేసిన జగన్కు తెలియదా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో మద్యం కు సంబంధించి సుమారు 98 వేల కోట్ల వ్యాపారం జరిగితే ఇప్పటికే 3200 కోట్ల కిక్ బ్యాక్ ద్వారా లబ్ధి పొందినట్టు ఒక సమాచారం స్పష్టమైందన్నారు. ఒక టీ షాప్ లో టీ తాగినా కూడా డిజిటల్ కరెన్సీ తీసుకోవడం జరుగుతోందని, అటువంటిది మీరు పూర్తిగా నగదు రూపేన వ్యాపారం చేసి కోట్ల రూపాయలు దండుకొని ఈరోజు ఒక్కొక్కరు పూర్తి ఆధారాలతో దొరికి అరెస్టు అవుతుంటే త్వరలో నా దగ్గరికి వస్తుందని భయంతో ముందుగానే నాకేం సంబంధం లేదని నంగనాచి మాటలు చెప్పడం ఏదైతే ఉందో అది చాలా సిగ్గుమాలిన వ్యవహారం అని విమర్శించారు. ఎన్నికలముందు విడతల వారీగా మద్య నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి దానిని తుంగలో తొక్కి సంవత్సరానికి 30 వేల కోట్ల టర్నోవర్ వస్తుందని దాని ద్వారా రాబోవు 20 సంవత్సరాలకు కావాల్సినంత బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవడం మీ రెండు నాలుకల ధోరణికి ఇది నిదర్శనమని ధ్వజమెత్తారు. రాజ్ కసిరెడ్డి ,సజ్జల రామకృష్ణారెడ్డి, ధనంజయ రెడ్డి ఇతర ఉన్నత అధికారులు వీరందరూ కూడా వారి సమక్షంలోనే సమావేశం నిర్వహించారన్నవ స్వయంగా చెప్పిన తర్వాత వారి ఫోన్ ట్రాన్సాక్షన్స్ కాల్ డేటా అన్నీ కూడా ప్రత్యక్షంగా దొరికినా కూడా ఎక్కడ నన్ను అరెస్టు చేస్తారని భయంతో మీడియా ముందుకు వచ్చి నాకేం సంబంధం లేదని చెప్పడం నీతి మాలిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, హిమగిరి యాదవ్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోతుగుంట రమేష్ నాయుడు

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జగన్ మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మే23 ప్రభాతవార్త

మండలంలోని మిట్టమీద పల్లెలో ఉచిత వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు శుక్రవారం ప్రారంభించారు. తిరుపతి రమాదేవి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం పత్తిపాటి రవి నాయుడు ఆధ్వర్యంలో మిట్టమీద పల్లె గ్రామాల ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైద్యం అనేది ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని, ఇలాంటి సమయంలో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, మాజీ అధ్యక్షుడు పొందూరు కొండయ్య నాయుడు, మాజీ ఎంపిటిసి గుడారు సుబ్రహ్మణ్యం, బాపనయ్య నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గొనిగుంట్ల మల్లికార్జున్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతాలమ్మ తల్లి తిరుణాల

ఖాజీపేట, మే 23, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల పరిధిలోని మిడుతూరు గ్రామం నందు శ్రీ సీతాలమ్మ తల్లి తిరుణాల ఉత్సవములు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు శ్రీ సీతాలమ్మ తల్లికి పంచామృతాభిషేకాలు, చల్ల మరియు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు పండ్ల విభాగంలో వృషభరాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఖాజీపేట మండల తెలుగుదేశం యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి మరియు తెదేపా నాయకులు నెల్లూరప్ప యాదవ్‌లు ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిని తెదేపా యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి 25వేల రూపాయలు, రెండవ బహుమతిని నెల్లూరప్ప యాదవ్ 20వేల రూపాయలు అందజేశారు. మూడవ బహుమతి 15వేల రూపాయలు, నాలుగవ బహుమతి పదివేల రూపాయలు, ఐదవ బహుమతి 5వేల రూపాయలు, ఆరవ బహుమతి 3వేల రూపాయలను అందజేశారు.

పట్టణ సుందరీకరణకై బోర్డులు తొలగించాలి

బద్వేల్ అర్బన్, మే 23, ప్రభాతవార్త

పట్టణ సుందరీకరణ లో భాగంగా అన్నీ ప్రధాన రహదారులలో ఉన్నటువంటి షాపులకు సంబంధించిన బోర్డులను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం మెరుగుపరచడంతో పాటు రోడ్డుపైకి వచ్చేలా డ్రైనేజీ పైన సైతం వ్యాపార ప్రకటనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడం తగదన్నారు .వీటిని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత షాపుల యజమానులు తమ వ్యాపార ప్రకటనలతో కూడిన బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవం

పోరుమామిళ్ల రూరల్, మే 23 ప్రభాతవార్త :

పోరుమామిళ్ళ టౌన్ మూలవీధి నందు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ శివరామనంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో చాలా అంగరంగ వైభవముగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాలలో బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్ సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి , వైయస్సార్ సిపి ముఖ్య నాయకులు, తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకున్నారు. తదనంతరము ఆలయ పెద్దలు శ్రీశ్రీశ్రీ శివరామానంద సరస్వతి స్వామి, నల్లేరు విశ్వనాథ రెడ్డి , పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ లను ఘనంగా సన్మానించారు.

ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న నాయకులు

వ్యక్తి ఆత్మహత్య

రామాపురం: మే 24 ప్రభాతవార్త

మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ సూ రకవాండ్లపల్లిలో ఇంటి స్థల విషయం గురించి తనకు న్యాయం జరగలేదని అవమానంతో పురుగులు మందు తాగి నందలూరు బసిరెడ్డి(70) అనే వ్యక్తి పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

అలగనూరు ఎద్దులకు ప్రథమ బహుమతి

చాపాడు. మే 23. ప్రభాతవార్త..

మండలంలోని విశ్వనాథపురం గ్రామం యందు హనుమాన్ జయంతి సందర్భంగా శుక్రవారం ఓల్డ్ కేటగిరి ఎద్దులకు బండలాగురు పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో నంద్యాల జిల్లా అలగనూరుకు చెందిన ఎద్దుల జత ప్రథమ బహుమతి సాధించాయి. కడప జిల్లా రంగసాయి పల్లె మార్తల వెంకటసుబ్బారెడ్డికి చెందిన ఎద్దుల జత ద్వితీయ స్థానాన్ని, అదేవిధంగా అనంతపురం జిల్లా రూక వారి పల్లె విద్య ఓబుల్ రెడ్డి ఎద్దుల జత తృతీయ స్థానాన్ని గెలుపొందాయి. వరుసగా ప్రథమ బహుమతి 70 వేల రూపాయలు రాజువారి పేట గ్రామానికి చెందిన వెన్నపూస వెంకటసుబ్బారెడ్డి, ద్వితీయ బహుమతి50వేలు అల్లాడుపల్లె సర్పంచ్ గోసులకు కిషోర్ కుమార్ రెడ్డి, తృతీయ బహుమతి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పిచ్చి పాటి మునిశేఖర్ రెడ్డి 40వేలు బహుమతులుగా ఇచ్చినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.

కిశోరి బాలికలకు కెరీర్ మార్గదర్శక శిక్షణ.

చిట్వేలి, మే 23, ప్రభాత వార్త:

కిషోరీ వికాసం వేషవి శిబిరంలో 7 సెషన్ లో భాగంగా చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో బాలికలకు విద్యా, నైపుణ్యం, కెరీర్ మార్గదర్శక పై శిక్షణ ఇచ్చారు. సిడిపిఓ మాట్లాడుతూ విద్య జీవితానికి వెలుగును ఇస్తుందన్నారు. ప్రతి బాలిక తనలోని నైపుణ్యాన్ని గుర్తించి ఉన్నత లక్ష్యంతో గమ్యాన్ని చేరాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే సాంకేతికతను, విలువైన సూచనలను పాటించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ మార్గాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై సూచనలు, భవిష్యత్ లక్ష్యాలకు ప్రణాళిక తయారీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి, విశాలాక్షి, మహిళా పోలీస్ నిర్మల, ఏఎన్ఎం సుబ్బమ్మ, మరియు ఆశావర్కర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ పై కిషోరీలకు సూచనలు ఇస్తున్న సిడిపిఓ.

రైతు బజార్ ను ప్రారంభించండి..

వేంపల్లి: మే 23 (ప్రభాత వార్త)

ఐదు మండలాలకు కూడాలిగా ఉన్న వేంపల్లి లో ప్రభుత్వం నిర్మించిన రైతు బజారు ను ప్రారంభించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లికి విచ్చేసిన రాష్ట్ర రైతుబజార్ల సీఈఓ కె మాధవిలత ను కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులకు కాకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకోవాలనే ఉద్దేశం తో రైతు బజార్ ను నిర్మిస్తే అధికారుల నిర్లక్ష్యం కారణం గా ప్రారంభానికి నోచుకోక పోవడం తో భాజపా రైతులతో కలసి గత ఏడాది నిరసన చేస్తే అందుకు స్పందించిన జిల్లా సంయుక్త అధికారి అదితి సింగ్ గారు ప్రయివేటు స్థలం లో ఉన్న కూరగాయల మార్కెట్ తీసివేసి రైతుబజార్ లో విక్రయాలు జరిగేలా చూడాలని ఆదేశాలను ఇచ్చిన ప్పటికి ఆమె ఆదేశాలను సైతం భేఖాతారు చేసారని చెప్పారు ఐతే ఇవాళ రైతు బజార్ సందర్శన కోసం వచ్చిన సీఈఓ మాధవి లత గారు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరలో నే రైతు బజార్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్, సోము దశరథ రాయల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు

బద్వేలు, మే 23, ప్రభాతవార్త

చౌక దుకాణాల ద్వారా రేషన్ ఇచ్చేలా కుటుంబం తీసుకున్న నిర్ణయం పై రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ప్రజాప్రతినిధుల చిత్రపటాలకు తహశీల్దారు కార్యాలయం వద్ద పాలాభిషేకం చేశారు. అనంతరం డీలర్ల సంఘం అధ్యక్షులు బి.వి. నారాయణ మాట్లాడుతూ గత కోనేలుగా రేషన్ ఇస్తూ దాని పైనే ఆధారపడి జీవిస్తున్న తమకు కొంతకాలం నుంచి దానిని దూరం చేస్తున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో వాటికి చెక్ పెడుతూ తిరిగి డీలర్లకే ఆ బాధ్యతను అప్పగించడం ఎంత సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డీలర్లపై నమ్మకముంచి ప్రజలకు చౌక దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయడంతో ప్రజలలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా డీలర్లు ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తారన్నారు. ఈ సందర్భంగా కుటుంబ ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యకమంలో రేషన్ షాపు డీలర్లు సుబ్బరాయుడు, సూరజ్, భాస్కర్ రెడ్డి, పుల్లారెడ్డి, శివారెడ్డి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, సికెదిన్నె, మైదుకూరు రూరల్ మైలవరం, పులివెందుల అర్బన్, బద్వేలు రూరల్. గోపవరం, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 26.05.2025 నుండి 31.05.2025 వరకు

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086